# మాదిగ వ్యాపారవేత్తకు అరుదైన గౌరవం....





ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్‌కర్నూల్ వనపర్తి

జోగులాంబ నారాయణపేట

శనివారం 16 ఆగస్టు 2025

పేజీలు : 10




# తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

## శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి

తెలంగాణ రైజింగ్ 2047 తో 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం వనపర్తి జిల్లాలోని ఐ.డి.ఓ.సి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన లక్ష్యాల పై ప్రగతి నివేదికను చదివి వినిపించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులను శాలువా తో సత్కరించారు. వేదికపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ గిరిధర్ రావుల, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య హాజరయ్యారు. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు పాఠశాలల విద్యార్థుల ద్వారా నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అదేవిధంగా, వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్సును ముఖ్య అతిథి మహేందర్ రెడ్డి, కలెక్టర్, ఎమ్మెల్యే లతో కలిసి తిలకించారు.

# చదువుతోనే సమాజంలో గుర్తింపు



# త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ప్రభుత్వ సలహాదారు ఎ.పి.జితేందర్ రెడ్డి



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో శుక్రవారం 79వ,స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ముఖ్య అతిథిగా ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ప్రభుత్వ సలహాదారు(క్రీడా వ్యవహారాలు) ఎ.పి.జితేందర్ రెడ్డి పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించి,జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని అన్నారు.

# 10వ బెటాలియన్ లో 79వ స్వతంత్ర దినోత్సవాన్ని ఘనంగా





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 15:** ఎర్రవల్లి మండల కేంద్రం లో 10వ బెటాలియన్ లో 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బెటాలియన్ ఇంచార్జ్ కమాండెంట్ జయరాజు ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.ఇంచార్జ్ కమాండెంట్ జయరాజు మాట్లాడుతూ,బ్రిటిష్ వారు వ్యాపార నిమిత్తం మన దేశం వచ్చి సుమారుగా రెండు వందల సంవత్సరాలు భారత దేశాన్ని తమ గుప్పెట్లో ఉంచుకుని, భారతీయులకు ఎన్నో ముప్పుతిప్పలు పెట్టారు. ఎంతోమంది స్వాతంత్ర సమరయోధులు తమ ప్రాణాలు సైతం పణంగా పెట్టి మనల్ని బ్రిటిష్ వారి నుంచి బ్రిటిష్ వారి నిరంకుశ,రాక్షస పాలన నుంచి విముక్తి కలిగించి మనకు స్వాతంత్రాన్ని తీసుకురాగలిగారు. అలాంటి మహనీయులు స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటు బార్డర్లో ఉండి దేశ రక్షణ చేస్తు దేశభక్తిని చాటుతున్న సైనికులను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.ఈ మధ్యకాలంలో దేశ పౌరులు సోషల్ మీడియా,ఆన్లైన్ బెట్టింగ్లకు పాల్పడి, అప్పుల బారిన పడుతున్నారు, ఎంతోమంది తమ ప్రాణాలను సహితం కోల్పోతున్నారు కావున ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నేటి బాలలే రేపటి పౌరులు కావున వారికి మంచి మార్గంలో నడిపిస్తూ దేశాభివృద్ధిలో భాగం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ లు శ్రీనివాసులు, పాణి ఆర్ ఐ లు నరసింహరాజు, ఆదినారాయణ, తిరుపతి రాజేశం, శ్రీనివాస్, మరియు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.అదేవిధంగా విధి ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ఈ సందర్భంగా కమాండెంట్ సేవా పథకాలు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు.

# వృద్ధాశ్రమంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కల్వకుర్తి,ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి పట్టణంలో ప్రజల భాగస్వామ్య సంస్థ మరియు డి డబ్ల్యూఓ కో మేనేజ్మెంట్ వృద్ధాశ్రమంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జాతిపిత మాత్మ గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ,జాతీయ పతాకాన్ని వృద్ధాశ్రమ నిర్వాహకులు పెరుమాళ్ళ వెంకటయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లను, దుస్తులను ఆయన పంపిణీ చేశారు. మహనీయుల త్యాగ ఫలితంగానే స్వాతంత్ర్యం సిద్ధించి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని పి.వెంకటయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో వృద్ధాశ్రమ కో-




ఆర్డినేటర్ బీ. పద్మ, అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ పరమేష్, యోగ టీచర్ సునంద, వృద్ధులు, సిబ్బంది తదితరు పాల్గొన్నారు.

# భీష్మరాజ్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డి భూనిర్వాసితులు చేపట్టిన దీక్షకు సంపూర్ణ మద్దతు

- 9వ రోజుకు చేరుకున్న భూ నిర్వాసితుల రిలే నిరాహార దీక్ష



**దామరగిద్ద ఆగస్టు 15(ప్రజాజ్యోతి):** దామరగిద్ద మండలం పరిధిలోని కానుకుర్తి గ్రామంలో చేపట్టిన నారాయణపేట - కోడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా భూములు కోల్పోతున్న భూ నిర్వాసితుల రిలే నిరాహార దీక్ష శుక్రవారం 9వ రోజుకు చేరుకున్నది. అనంతరం భీష్మరాజ్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డి దీక్షలో పాల్గొని భూనిర్వాసితులు చేపట్టిన దీక్షకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీష్మరాజ్ ఫౌండేషన్ ద్వారా భూములు కోల్పోతున్న రైతుల సమస్యలు ముఖ్యమంత్రికి చేరే విధంగా తన వంతుగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న భూ నిర్వాసితుల నుండి బలవంతపు భూసేకరణ ఆపాలన్నారు. భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇట్టి కార్యక్రమంలో భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులు భూ నిర్వాసితులు కమిటీ సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగఫలమే దేశానికి స్వాతంత్యం

డీసీసీ అధ్యక్షులు. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఆగస్టు 15:** ఎందరో మహనీయుల పోరాటం, త్యాగఫలమే దేశానికి స్వాతంత్రం సిద్ధించిందని డీసీసీ అధ్యక్షుడు. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నాడు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు జాతీయ జెండాను ఎగుర వేసి ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. హరిత విప్లవం. క్షీర విప్లవం. ఎన్నో భారీ ప్రాజెక్టులను నిర్మించి దేశాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపి ప్రపంచంతో పోటీపడేలా అద్భుతంగా తీర్చిదిద్దారని అన్నారు. మాజీ ప్రధాని ఇందిరిగాంధీ హయాంలో బ్యాంకుల జాతీయకరణ రాజీవ్ గాంధీ నేతృత్వంలో సాంకేతిక విప్లవం మన్మోహన్ సింగ్ తన హయాంలో ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని ఆయన తెలిపారు. వారి బాటలో రైజింగ్ తెలంగాణ నినాదంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత నాయకులు ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షుడు ఎన్ పి వెంకటేశ్ చంద్రకుమార్ గౌడ్ అన్వర్ పాష సీజే బెనహర్ సిరాజ్ ఖాద్రీ, అరవింద్ రెడ్డి, రాఘవేందర్ రాజు సాయిబాబా రాములు యాదవ్.అవేజ్. అజ్మత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## సమరయోధుల అడుగుజాడల్లో కలిసి నడుద్దాం

డిసిసి మీడియా సెల్ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ సీజే బెనహర్



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఆగస్టు 15:** స్వాతంత్ర్య సమరయోధుల అడుగుజాడల్లో కలిసి నడుద్దామని డిసిసి మీడియా సెల్ కన్వీనర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సీజే బెనహర్ అన్నారు. జిల్లా కేంద్రం క్రిస్టియన్ పల్లి కాలనీ లోగల కమ్యూనిటీహాల్ ఆవరణలో శుక్రవారం నాడు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీజే బెనహర్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య కోసం ఎంతోమంది ప్రాణాలను త్యాగం చేశారని అన్నారు. సమరయోధుల ఆశయ సాధన కోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సిబి శ్రీ పూజిత.ఆర్ పి దివ్య. అంగన్ వాడి టీచర్లు కళారంజని. పద్మ. సువర్ణ లలిత. ప్రమీల. ఇర్ఫానా. మహముదా. వనజ నజీర పావని. అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

**శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రైజింగ్ 2047 తో 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం వనపర్తి జిల్లాలోని ఐ.డి.ఓ.సి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన లక్ష్యాల పై ప్రగతి నివేదికను చదివి వినిపించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులను శాలువా తో సత్కరించారు. వేదికపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ గిరిధర్ రావుల, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య హాజరయ్యారు. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు పాఠశాలల విద్యార్థుల ద్వారా నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అదేవిధంగా, వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్సును ముఖ్య అతిథి మహేందర్ రెడ్డి, కలెక్టర్, ఎమ్మెల్యే లతో కలిసి తిలకించారు. ప్రభుత్వ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు సిబ్బందికి ముఖ్య అతిథి ప్రశంసా పత్రాలు అందజేసారు. జిల్లాలోని మెప్మా మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలకు సంబంధించిన రూ.10.08 కోట్ల చెక్కును అందజేశారు. గత విద్యా సంవత్సరంలో ఉత్తమ మార్కులు ఆయన ప్రసంగిస్తూ 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ, ఇట్టి వేడుకలకు హాజరైన స్వాతంత్ర్య సమరయోధులకు, పార్లమెంట్ సభ్యులకు, శాసన మండలి సభ్యులకు, శాసన సభ్యులకు, కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా న్యాయమూర్తులకు, జిల్లా ఎస్పీ, ఇతర ప్రజాప్రతినిధులకు, వివిధ శాఖల జిల్లా అధికారులకు, విద్యార్థులకు, ప్రింట్ %ఠ% ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు, పుర ప్రముఖులకు హృదయ పూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని, అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసిందన్నారు. మహాత్ముడి సారథ్యంలో బయట శత్రువులైన బ్రిటీషర్లపై యుద్ధం గెలిచిన మనం.. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో దేశ అంతర్గత శత్రువులైన పేదరికం, అసమానతలు, అస్పృశ్యత, అంటరానితనంపై పోరాటానికి నాంది పలికామన్నారు. 1947 ఆగష్టు 15వ తేదీన స్వాతంత్ర్యం సాధించిన అనంతరం దేశ ఉజ్వల భవిష్యత్తు, పునర్నిర్మాణానికై పంచవర్ష ప్రణాళికలు రూపొందించి దేశ, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి అనేక వినూత్న పథకాలు ప్రవేశపెట్టడం ద్వారా భారతదేశం ఈనాడు చేరిందని అనటంలో అతిశయోక్తి లేదని చెప్పారు. నిరుపేదలకు ఆకలి తీర్చే వరంగా సన్న బియ్యం పంపిణీ 70 ఏళ్లుగా పీడీఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి “సన్న బియ్యం” పంపిణీని ప్రారంభించిందన్నారు. 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో, 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు .జిల్లాలో కొత్తగా 17వేల 490 రేషన్ కార్డులను జారీ ఈ ఏడాది జులై 14 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించామని, జిల్లాలో కొత్తగా 17,490 రేషన్ కార్డులను జారీచేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం వున్న కార్డుల్లో కొత్తగా 29,858 మందిని చేర్చడం జరిగిందనీ ఏప్రిల్ నెల నుండి దొడ్డ బియ్యానికి బదులుగా సన్న రకం బియ్యాన్ని రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యునికి అందచేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో రైతు రుణమాఫీ పథకంతో 60,545 రైతులకు రుణ విముక్తి గత ఏడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణమాఫీకి ఈ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసిందన్నారు. జిల్లాలో రైతు రుణమాఫీ పథకం కింద మొత్తం 60వేల 545 మంది రైతులకు 480 కోట్ల 91 లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించామని పరిమితులు లేకుండా ప్రతి రైతుకు ఈ పథకం కింద సాయం చేశామన్నారు. జూన్ 16న ప్రారంభించి కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశామని రాష్ట్రంలోని 70 లక్షల, 11 వేల, 184 మంది రైతులకు ఈ సాయం అందించామని కొత్తగా దరఖాస్తు చేసుకున్న 1.2 లక్షల మంది రైతులకు కూడా పెట్టుబడి సాయం అందించామన్నారు. జిల్లాలో యాసంగి సీజన్ కు 1,75,869 మంది రైతులకు రూ.205.9 కోట్లను వారి ఖాతాలలో జమచేయడం జరిగిందన్నారు. సన్నాలకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తూ జిల్లాలో గత ఏడాది 4.99కోట్ల టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వ్యవసాయానికి ఉచిత విద్యుత్ లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీని కోసం రూ.16,691 కోట్ల సబ్సిడీని విద్యుత్తు సంస్థలకు చెల్లిస్తున్నాం. జిల్లాలో వ్యవసాయ ఇతర రంగాలకు నాణ్యమైన నిరంతర విద్యుత్ అందించేందుకు జిల్లాలో కొత్తగా 29, మంది లబ్దిదారులను ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఇందులో 52% ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించడం జరిగిందనీ గ్రౌండింగ్ లో మన జిల్లా రాష్ట్రంలో 10 స్థానంలో రూపాయలను ఖర్చు చేయడం జరిగిందన్నారు. వైద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట 27 ఎకరాల విస్తీర్ణంలో 2,700 కోట్ల రూపాయల వ్యయంతో నయా ఉస్మానియా ఆస్పత్రి భవన సముదాయాన్ని నిర్మిస్తున్నామని, రాష్ట్రంలో అనేక చోట్ల వైద్య విద్యా కళాశాలలు నిర్మిస్తున్నామన్నారు. ఈ ప్రభుత్వం వైద్యారోగ్య రంగంపై 16 వేల 521 కోట్ల రూపాయలు వ్యయం చేసిందన్నారు. జిల్లాలో ఉన్న 330 పడకల ఆసుపత్రిని 530 పడకల ఆసుపత్రిగా మార్చడం జరిగిందనీ పెబ్బేర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంగా మార్చేందుకు ముఖ్య మంత్రి జిల్లా పర్యటన సందర్భంగా శంకుస్థాపన చేశారు. జిల్లాలో డయాబెటిస్ వ్యాధిని నియంత్రించేందుకు “మిషన్ మధుమేహ కార్యక్రమం ద్వారా 30 సంవత్సరాలు దాటిన 3 లక్షల 10 వేల మందికి పరీక్షలు నిర్వహించి, 19 వేల 643 మందికి డయాబెటిస్ వ్యాధి ఉన్నట్లుగా గుర్తించమని అలాగే డయాబెటిస్ రోగులకు అవసరమైన చికిత్స, మందులు సకాలంలో పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. సాధన ఈ ప్రభుత్వం వచ్చిన 48 గంటల్లోనే మహాలక్ష్మీ పథకం కింద ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించామన్నారు. ఈ పథకం కింద ఆడబిడ్డలకు రూ. 6790 కోట్లు ఆదా అయ్యిందనీ ఇటీవలే 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటడం మా విజయాలలో మరో మైలురాయి. వనపర్తి జిల్లాలో ఇప్పటి వరకు 97కోట్ల 54లక్షల రూపాయల లబ్దిపొందడం జరిగిందన్నారు. 500లకే వంటగ్యాస్ సరఫరా వనపర్తి జిల్లాలో ఇప్పటివరకు 84వేల 934 మందికి గాను 2లక్షల 34వేల 879 సిలిండర్లను పంపిణీ చేసి రూ.6.56కోట్ల లబ్ది చేకూర్చడం జరిగిందన్నారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 2025-26 సంవత్సరానికి గాను ఇప్పటివరకు 62కోట్ల 21లక్షల రుణాలను అందించడం జరిగిందనీ అలాగే రూ.13.06 కోట్ల వడ్డీ లేని మండల మహిళా సమాఖ్యలకు ఒక్కొకటి చొప్పున 10 ఆర్టీసీ బస్సులను అందించడం జరిగిందన్నారు. వీటి ద్వారా ప్రతి మండల మహిళా సమాఖ్యకు నెలకు దాదాపుగా 69వేల ఆదాయం వస్తుందనీ మహిళా సంఘాల ద్వారా 2025-26 సంవత్సరానికి గాను 30వేల 210 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రెండు జతల దుస్తులు కుట్టించడం జరిగిందన్నారు. 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ యువత ఉద్యోగ, ఉపాధికి పెద్ద పీట వేస్తున్నామని ఈ ప్రభుత్వం ఏర్పడిన మరుక్షణం టీజీపీఎస్సీని సంస్కరించిందన్నారు. 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. తెలంగాణ మాగాణాలకు చివరి



ఆయకట్టు వరకు సాగునీరు ఇచ్చే ప్రణాళికలతో పెండింగ్ ప్రాజెక్టులను లక్ష్యాలు నిర్దేశించుకుని పూర్తి, కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటాల సాధనలో రాజీపడబోదన్నారు. శాశ్వత హక్కుల సాధనలో విజయం సాధించేలా మన ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో పని చేస్తుందన్నారు. ‘తెలంగాణ రైజింగ్ 2047’ తో వేగంగా అభివృద్ధి 2047 నాటికి భారతదేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ చేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్న సంకల్ప దార్శనిక పత్రమే ‘తెలంగాణ రైజింగ్ 2047’. 2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చే మహత్తర లక్ష్య పత్రంగా తెలంగాణ రైజింగ్ 2047 ఉంటుందన్నారు. ఇది కేవలం ప్రణాళిక కాదు. ప్రపంచ వేదికపై తెలంగాణను సగర్వంగా నిలబెట్టే సంకల్పంతో పనిచేస్తున్నామన్నారు. జిల్లాలో పకడ్బందీగా శాంతిభద్రతల పరిరక్షణ జిల్లాలో మెరుగైన శాంతిభద్రతల కల్పనలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసి జిల్లాలోని అన్ని మండలాలలో సీసీటీవీ కెమెరాలు ద్వారా పర్యవేక్షణ చేసి, నేరాలను నియంత్రించటం జరుగుతున్నదన్నారు. షీ టీం, భరోసా కేంద్రాల ద్వారా మహిళల రక్షణకు భరోస కల్పించారు. సైబర్ క్రైమ్ విభాగాన్ని ఏర్పాటు చేసి జిల్లాలో సైబర్ నేరాలను నియంత్రించటం జరుగుతుందన్నారు. అలాగే జిల్లా ప్రజలు, యువత సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది అనేక అవగాహన కార్యక్రమాలు కల్పించటం జరుతుందన్నారు. గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల వాడకంపై జిల్లాలో ప్రత్యేక పోలీస్ నిషా టీమ్స్ ఏర్పాటు చేసి, ప్రత్యేక నార్కోటిక్ డాగ్స్ ద్వారా బ్లాక్ స్పాట్స్, బస్టాండ్, కళాశాలలు, ఇతర రద్దీ గల ప్రాంతాలలో తనిఖీలు నిర్వహిస్తూ, జిల్లాలో యువతకు పోలీస్ శాఖ అధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, జిల్లాను మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దుతున్నందుకు జిల్లా పోలీస్ శాఖను అభినందిస్తున్నామని తెలియజేస్తూ, ప్రజలందరికీ మరోసారి భారత స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వీరా రెడ్డి, డీఎస్పీలు, జిల్లా అధికారులు, వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ కమిటి చైర్మన్ ప్రమోదిని, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, సిబ్బంది, చిన్నారులు, ప్రజలు, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ప్రభుత్వ సలహాదారు ఎ.పి.జితేందర్ రెడ్డి

**ఘనంగా 79వ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**



**గద్వాల ఆగస్టు15(ప్రజా జ్యోతి ప్రతినిధి):**జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో శుక్రవారం 79వ,స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ముఖ్య అతిథిగా ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ప్రభుత్వ సలహాదారు(క్రీడా వ్యవహారాలు) ఎ.పి.జితేందర్ రెడ్డి పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించి,జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు వివరాలను తన సందేశం ద్వారా తెలియజేస్తూ, భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శమని, స్వాతంత్ర్యం తరువాత పేదరికం, అసమానతలు, అస్పృశ్యతపై పోరాటం ప్రారంభించి ప్రజాస్వామ్య పునాదులు వేసినట్లు తెలిపారు. 70 ఏళ్లుగా ప్రజల ఆహార భద్రత కోసం పి.డి.ఎస్ వ్యవస్థ భరోసా ఇస్తోందని, ఉగాది నుండి "సన్న బియ్యం"పంపిణీ ప్రారంభించబడిందని తెలిపారు. జూన్, జూలై, ఆగస్ట్ లో 1,64, 357 రేషన్ కార్డుదారులకు 11,163 మెట్రిక్ టన్నుల ఉచిత రేషన్ సన్న బియ్యాన్ని పంపిణీ చేసినట్లు తెలిపారు.జూలై 14 నుండి కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించి, పదేళ్ల తర్వాత రేషన్ షాపుల వద్ద సందడి మొదలైందని తెలిపారు.రైతు సంక్షేమంలో 58,113 మంది రైతులకు 513 కోట్ల99లక్షల రూపాయల పంట రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు."ఇందిరమ్మ రైతు భరోసా"పథకం కింద ఎకరాకు 12,000 రూపాయల పెట్టుబడి సాయం అందించారని,జూన్ 16న ప్రారంభించి 9 రోజులలో 9,000 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. జిల్లాలో 2025-26 వ,వానాకాలంలో 1,69,299 మంది రైతులకు 268 కోట్ల 84 లక్షల రూపాయలు నేరుగా ఖాతాల్లో జమ చేసినట్లు,కొత్త దరఖాస్తు చేసిన 3, 289 రైతులకి కూడా పెట్టుబడి సాయం అందించారని పేర్కొన్నారు. జిల్లాలో75 కొనుగోలు కేంద్రాల్లో 95,378 మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేసి,క్వింటాల్‌కు500 రూపాయల బోనస్ ఇస్తూ 221.27కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు.జిల్లాలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ పంపిణీ లో భాగంగా 59, 505 పంపు సెట్లకు విద్యుత్ అందించడం, దీనికి 42.80 కోట్లు సబ్సిడీ చెల్లిస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వ్యవసాయ సంక్షేమానికి 1,13,000 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు.తొలి విడతలో ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం, మొత్తం 22,500 కోట్లు ఖర్చు, ఒక్క ఏడాదిలో 4,50, 000 ఇళ్ల నిర్మాణం పూర్తి చేయబోతున్నట్లు, ఇప్పటివరకు 6, 815 గృహాలు మంజూరు,816 గృహాల నిర్మాణ దశల బట్టి లబ్ధిదారులకు నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.స్థానిక సంస్థలలో, విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు 42 రిజర్వేషన్లు కల్పించే బిల్లు ఈ ఏడాది మార్చి17న రాష్ట్ర శాసనసభ ఆమోదించిందని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి, రాష్ట్రంలోని 59 ఎస్సీ ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించి, గ్రూప్-లో15, గ్రూప్-2లో 18, గ్రూప్-3లో 26 కులాలను చేర్చినట్లు తెలిపారు.ఆరోగ్య శ్రీ పరిధిని5లక్షల నుండి 10 లక్షల రూపాయలకు పెంచి, జిల్లాలో 10,723 మందికి వైద్య సేవలు అందించడానికి 27.63 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. 27 ఎకరాల విస్తీర్ణంలో 2,700 కోట్లు ఖర్చు చేసి నూతన ఉస్మానియా ఆసుపత్రి భవన సముదాయం నిర్మించడం, 34 ఎకరాల విస్తీర్ణంలో 101.20 కోట్లు వ్యయంతో మెడికల్ కాలేజీ, నర్సింగ్, అకడమిక్ బ్లాక్, సెంట్రల్ మెడిసిన్ స్టోర్, క్రిటికల్ కేర్ యూనిట్ల నిర్మాణం,వాటిలో మెడికల్ కాలేజీ, సెంట్రల్ మెడిసిన్ స్టోర్ పూర్తయి ఉపయోగంలో, మిగతా పనులు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. మహాలక్ష్మీ పథకం కింద ఆడబిడ్డలకు ఆర్టీసీ ఉచిత రవాణా సౌకర్యం, జిల్లాలో 77.26 కోట్లు ఆదా,200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటినట్లు, రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమానికి మొత్తం 46, 689 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. యువతకు టీజీపీఎస్సీ ద్వారా 60,000 ఉద్యోగాలు భర్తీ చేసినట్లు వివరించారు. తెలంగాణలో సాగునీరు, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడం, కృష్ణా-గోదావరి వాటాల సాధనలో విజయాన్ని సాధించేందుకు ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో పని చేస్తుందని చెప్పారు. "తెలంగాణ రైజింగ్ 2047" ప్రణాళికలో 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థ, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధించడం లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాన్ని గౌరవప్రదంగా ప్రపంచ వేదికపై నిలబెట్టే సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం దేశభక్తి ఉట్టిపడేలా బాల భవన్, వివిధ పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేసి ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఐడీఓసీలో పథకావిష్కరణ గావించిన జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అంతకు ముందు జిల్లా కలెక్టర్ బి. ఎం.సంతోష్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా అధికారులతో కలసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర సమర యోధులకు ఘనంగా నివాళు అర్పించారు. ఈ కార్యక్రమంలో గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ శాసనసభ్యులు విజయుడు, జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీవో అలివేలు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు వివిధ శాఖల జిల్లా అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సేవ కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే..



**దేవరకద్ర ఆగస్టు 15 ప్రజాజ్యోతి** మండల పరిధిలోని పెద్ద గోపులాపురం, అలాగే చిన్నచింతకుంట మండల పరిధిలోని లాల్ కోట గ్రామంలో శుక్రవారం హైదరాబాద్ అగ్రికల్చర్ కోపరేటివ్ అసోసియేషన్ హ కా హెచ్ ఏ సి ఏ రైతు సేవ కేంద్రాలను స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ రైతు సేవ కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గ్రామీణ ప్రాంతాలలో రెడ్ సేవ కేంద్రాలను ఏర్పాటు చేయడం ఎంతో హర్షించదగ్గ విషయం అని ఆయన అన్నారు. ఈ రైతు సేవకేంద్రాలలో రైతులకు అందుబాటులో ఉండే విధంగా యూరియా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజర్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అంజిల్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కథలయ్య, కురుమూర్తి దేవస్థానం చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, అధికారులు పార్టీ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ? విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



**? అడ్డాకుల. ఆగస్టు 15( ప్రజా జ్యోతి )** భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం అడ్డాకుల మండల పరిధిలోని వర్నె గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మన్ సూర్, తన సొంత డబ్బులతో నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనార్దన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, విజయ్ కుమార్ శెట్టి, కళ్యాణ్ రెడ్డి, అంజన్న, బుసిరెడ్డి, బొంబాయి కొండన్న, బాలనాగన్న, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు


## జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ డి. జానకి**



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఆగస్టు 15:** 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీస్ అధికారి జిల్లా ఎస్పీ డి. జానకి.జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మనకు లభించిన స్వాతంత్ర్యం ఎంతోమంది మహనీయుల ప్రాణత్యాగ ఫలితం. వారి త్యాగాన్ని గుర్తుచుకొని, దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలి అన్నారు.అలాగే పోలీస్ సిబ్బంది తమ విధుల్లో నిబద్ధత క్రమశిక్షణ ప్రజా సేవకు కట్టుబడి పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి రత్నం ఏ ఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్ .డిఎస్పీ వెంకటేశ్వర్లు. డిసి ఆర్.బి డి.ఎస్.పి రమణా రెడ్డి. ఏ ఆర్ డి.ఎస్.పి శ్రీనివాసులు ఏవో రుక్మిణి భాయి. వన్ టౌన్.టు టౌన్ మహబూబ్ నగర్ రూరల్ సీఐలు. ఆర్ ఐ లు కృష్ణయ్య.రవి. నగేష్ ఎస్ఐలు. ఆర్ఎస్ఐలు లు డిపిఓ సిబ్బంది. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ఘనంగా పూజలు..





**దేవరకద్ర ఆగస్టు 15 ప్రజాజ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు హరి శంకర శర్మ అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి పట్టువస్త్రాలతో పూలతో అలంకరణ చేశారు. అమ్మవారికి మహిళలు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. తదుపరి ఆలయం వద్ద కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించి అనంతరం పల్లకిసేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

# రెపరెపలాడిన జాతీయ జెండాలు..

**దేవరకద్ర ఆగస్టు 15 ప్రజాజ్యోతి** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో నాయకులు విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలను రంగురంగులతో ముస్తాబు చేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు. తదుపరి పాత గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద శ్రీనివాసరావు, తాసిల్దార్ కార్యాలయం వద్ద కృష్ణయ్య, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై నాగన్న, మున్సిపాలిటీ కార్యాలయం వద్ద వ్యవసాయ కార్యాలయం వద్ద రాజేంద్ర అగర్వాల్ ఇందిరాగాంధీ కట్ట వద్ద కాటం ప్రదీప్ కుమార్ గౌడ్, మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ ఫరూక్ అలీ, జాతీయ జెండాలను ఎగరవేశారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపల్ ఊర్మిళ, బాలికల పాఠశాల వద్ద నాగేంద్రమ్మ, సింగిల్ విండో కార్యాలయం వద్ద నరేందర్ రెడ్డి, ఎంఈఓ కార్యాలయం వద్ద బలరాం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంవద్ద కథలయ్య, భవిత కళాశాల వద్ద సతీష్ రెడ్డి, అనుష హైస్కూల్ వద్ద మణెమ్మ తిప్పారెడ్డి, శ్రీ వాణి శిశు మందిర్ హై స్కూల్ వద్ద వసంత సుధాకర్ రెడ్డి, మార్కెట్ కార్యాలయం వద్ద చైర్మన్ కథలయ్య ముందుగా హడావుడిగా జాతీయ జెండా ఎగర వేసేటప్పుడు తలకిందులైంది. వెంటనే దాన్ని సరిచేసి మళ్లీ ఎగరవేశారు. యుపిఎస్ పాఠశాల వద్ద ఆంజనేయులు, గ్రంథాలయము మహిళా సమైక్య భవనం ఎస్ టి ఓ కార్యాలయము అంగన్వాడి పాఠశాలలో జాతీయ జెండాలను ఎగురవేశారు. అలాగే మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పాఠశాల వద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు.




# స్పోర్ట్స్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

పెబ్బేరు ఆగస్టు15 (ప్రజా జ్యోతి) బీమండల కేంద్రానికి చెందిన క్రికెట్ కోచర్ శంకర్ పెబ్బేరు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న స్పోర్ట్స్ షాపును శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యతోపాటు విద్యార్థులకు క్రీడపై కూడా పట్టుండాలని క్రికెట్ క్రీడల్లో తర్ఫూజ్ నిచ్చే శంకర్ స్వయంగా తానే స్పోర్ట్స్ షాప్ ను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని ఎమ్మెల్యే శంకర్ను అభినందించారు యువకులు ఉన్నత చదువులతో పాటు ప్రభుత్వపరమైన ఉద్యోగ సాధన కోసం ప్రయత్నిస్తూనే స్వయం ఉపాధి రంగాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు కార్యక్రమంలో పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్ అయ్యవారిపల్లి లక్ష్మణ్ గుమ్మడం నిరంజన్ రెడ్డి రణధీర్ రెడ్డి డైరెక్టర్ రాములు మార్కెట్ డైరెక్టరీ రామన్ గౌడు బురుమోని రాముల లు. యాదవ్ సర్వీస్. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ శివ కుమార్ మార్కెట్ డైరెక్టర్ మోతేరాములు వనం మల్లేష్ యాదవ్ తిరుపతయ్య యాదవ్. శివ సాయి, వడ్డే అంజి, పాతపల్లి సర్పంచ్ రవీందర్ నాయుడు, వినయ్ కుమార్, బాలరాజు, కాటమోని వెంకటయ్య గౌడ్, యుగంధర్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, షకీల్, వెంకటేష్ రంగాపురం, సుధాకర్ గుమ్మడం, ఉల్లిగడ్డల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



# తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

౦- తహశీల్దార్ తిరుపతయ్య

**దామరగిద్ద ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** దామరగిద్ద మండలం కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ తిరుపతయ్య త్రివర్ణ పతకాన్ని ఎగరవేస్తూ జాతీయ గీతాన్ని ఆలాపించారు. అనంతరం తహశీల్దార్ తిరుపతయ్య విద్యార్థులకు పెన్నులు నోటుబుక్కులు పంపిణీ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది పోలీసులు సిబ్బంది ప్రజాప్రతినిధులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## ఉత్తమ అధ్యాపకుడికి అభినందనల వెల్లువ



**మల్దకల్ ఆగస్టు 15(ప్రజా జ్యోతి డివిజన్):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కామర్స్ అధ్యాపకులు కే.నరసింహులు ఉత్తమ అధ్యాపకునిగా ఎంపిక కావడం పట్ల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి యం హృదయ రాజు,కళాశాల ప్రిన్సిపాల్ జి.కృష్ణ,వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ లు మరియు అధ్యాపకులు అభినందనలు తెలిపారు. 79వ,స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా స్థాయిలో ఉత్తమ అధ్యాపకుల ఎంపికలో భాగంగా మల్దకల్ కళాశాల కామర్స్ అధ్యాపకులు కే నర్సింలు ఎంపిక కావడం జరిగిందని తెలుపుతూ ఆయన చేసిన సేవకు మంచి గుర్తింపు లభించిందని గత 22 సంవత్సరాల నుండి విద్యార్థుల శ్రేయస్సు కోసం నిరంతరం తపన పడే వ్యక్తి,ఈ అవార్డుకు తగిన వ్యక్తి అని తెలియజేశారు. వృత్తిపట్ల పూర్తి అంకితభావం,క్రమశిక్షణ కలిగిన వ్యక్తి అని,ఈయన శిష్యరికం లో చాలామంది విద్యార్థులు మంచి ఉన్నత స్థాయిలలో స్థిరపడ్డారని కొనియాడారు. ఈ సందర్భంగా కే నరసింహులు గద్వాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ముఖ్య అతిథులచే మరియు జిల్లా అధికార యంత్రాంగం చే అవార్డు స్వీకరించడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ, ఈ గుర్తింపు ఇంకా తన బాధ్యత పెంచిందని, తనను ఎంపిక చేసిన డిఐఈఓ, ప్రిన్సిపాల్ కు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రామాంజనేయ గౌడ్, గోవర్ధన్ శెట్టి, భాగ్యలక్ష్మి, మాధురి, రాఘవేంద్ర, నీలవేణి, శ్రీకాంత్, బాలకృష్ణ, సుధాకర్ మరియు అధ్యాపకేతర సిబ్బంది శ్రీనివాసులు, హనుమంతు తదితరులు, అభినందనలు తెలిపారు.

## ఉత్తమ అవార్డులు అందుకున్న అధికారులు



**మహబూబ్ నగర్ ఆగస్టు 15 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జిల్లా కేంద్రం లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ విజేందిర బోయి, ఎస్పీ దరావత్ జానకి, అదనపు కలెక్టర్ లు శివేంద్ర ప్రతాప్,నర్సింహారెడ్డి ల చేతులమీదుగా అందజేశారు. ఉత్తమ అధికారిగా జిల్లా సహకార అధికారి, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి(ఇంచార్జి) శంకరాచారి, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ గౌడ్,సహకార శాఖ డిప్యూటీ రిజిస్ట్రార్, ఆడిట్ అధికారి టైటస్ పాల్, గృహ నిర్మాణ శాఖ పిడి వైద్యం భాస్కర్, మిషన్ భగీరథ (ఇంట్రా) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పుల్లారెడ్డి తదితరులు కలెక్టర్ ఎస్పీ చేతులమీదుగా ప్రశంస పత్రాలను అందుకున్నారు.

# గద్వాల పిల్లిగుండ్ల కాలనీలో నూతన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రారంభం

**గద్వాల ఆగస్టు 15(ప్రజా జ్యోతి ప్రతినిధి):**విద్యార్థుల సంక్షేమం కోసం అవసరమైన అన్ని సౌకర్యాలను అందిస్తూ,ప్రభుత్వం విద్యా రంగాన్ని అభివృద్ధి చేస్తోందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు.శుక్రవారం గద్వాల్ కేంద్రంలోని పిల్లిగుండ్ల కాలనీ లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టి,విద్యార్థుల అభివృద్ధి,వారి భవిష్యత్తు కోసం కొత్త పాఠశాలలను ప్రారంభిస్తోందని తెలిపారు. గద్వాల్ వేగంగా అభివృద్ధి చెంది విస్తరిస్తున్న నేపథ్యంలో, పాఠశాలలకు దూరంగా ఉన్న ప్రాంతాల విద్యార్థుల సౌకర్యార్థం జిల్లాలో గుర్తించిన ఆరు ప్రదేశాల్లో ఒకటైన పిల్లిగుండ్ల కాలనీలో ఈ రోజు కొత్త పాఠశాలను ప్రారంభించామని తెలిపారు.రైట్ టు ఎడ్యుకేషన్ చట్టం ప్రకారం ప్రతి రెండు కిలోమీటర్ల పరిధిలో పాఠశాల ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగుతున్న ఈ పాఠశాలకు త్వరలో ప్రభుత్వ నిధులతో శాశ్వత భవనం నిర్మించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం విద్యా వ్యవస్థ మరియు విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించి, అవసరమున్న ప్రాంతాల్లో పాఠశాలలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గతంలోనే



గద్వాల్ టౌన్ డబుల్ బెడ్‌రూం ఇళ్ల సమీపంలోని విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు.ఇప్పుడు పిల్లిగుండ్ల కాలనీలో ప్రారంభించిన ఈ పాఠశాల స్థానిక పిల్లలకు సులభమైన చదువు, సౌకర్యవంతమైన రాకపోకలు కలిగిస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ పాఠశాలను 10వ,తరగతి వరకు విస్తరించేలా కృషి చేస్తానని తెలిపారు.జిల్లాలో ఎక్కడ పాఠశాల అవసరం ఉన్నా వాటిని నిర్మించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,గద్వాల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నల్ల హనుమంతు, మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ హంపయ్య, ఉపాధ్యాయులు రేఖ, పరుశరామ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి ఆఫీస్ లో జాతీయ జెండా ఆవిష్కరణ



**గద్వాల( ప్రజా జ్యోతి) ఆగస్టు 15: గద్వాల జిల్లా** లోని జీవిత బీమా సంస్థ అయినటువంటి ఎల్ఐసి బ్రాంచ్ ఆఫీస్ ఆవరణలో 15 ఆగస్టు సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ శ్రీ కులశేఖర్ జండా ఎగరవేయడం జరిగింది.సీనియర్ ఏజెంట్ అయినటువంటి శ్రీనివాస్ గౌడ్.లియాపీ సెక్రెటరీ మురళీకృష్ణ మాట్లాడారు.ఇట్టి కార్యక్రమంలో అదేవిధంగా ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ గద్వాల బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు మాట్లాడుతూ 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా క్లాస్ వన్ ఆఫీసర్స్ కి క్లాస్ టు ఆఫీసర్స్ కి మరియు క్లాస్ త్రీఎంప్లాయిస్ కి అదేవిధంగా ఏజెంట్ మిత్రులందరికీ 79 వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మన దేశం అంటే కేవలం ఒక భూభాగం కాదు కోట్లాది గుండె లు పంచుకునే పండుగ ఈ పండుగ నిజం కావడానికి తమ జీవితాలను త్యాగం చేసిన వీరులందరికీ వందనాలు స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు. స్వేచ్ఛ అనేది మనకు సులభంగా రాలేదు అది అమరుల రక్తంతో వారి నిస్వార్థంతో త్యాగాలతో సాధించుకున్న వరం దీనిని మరమందరము గుర్తుంచుకోవాల్సిన దినం. రంగులు వేరైనా మతం వేరైనా మన అందరి గమ్యం ఒక్కటే మన జెండాలోని మూడు రంగుల లాగానే మనం కూడా కలిసి ఉండాలి ఈ దేశం మరింత గొప్పగా వెలుగుతుంది.మన దేశానికి వచ్చిన స్వసంత్రం రోజునే మరికొన్ని దేశాలలో కూడా స్వతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నారు. అట్టి దేశాలు ఉత్తర కొరియా,ఈ దేశం జపాన్ ఆక్రము నుండి విముక్తి పొందిన దేశం. బహరేన్ దేశం1971 బ్రిటిష్ పాలకుల బానిసత్వం నుండి విముక్తి పొందిన దేశం. కాంగ్ దేశం ఫ్రాన్స్ పాలన నుండి విముక్తి పొందిన దేశం ఆ లైన్ స్టైల్ దేశం ఇది ప్రపంచంలోనే అతి చిన్న ఆరవదేశం ఇది జర్మనీ ఆదిపత్యంలో ఉండేది జర్మనీ దేశం నుండి విముక్తి పొందిన దేశం.ఇకపోతే మన జీవిత బీమా సంస్థ గురించి.భారతదేశంలో మొత్తం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ బ్రాంచ్ లు 2048 ఉన్నవి.అందులో పని చేస్తున్న ఉద్యోగస్తులు 91 6 06. భారతదేశం మొత్తం ఏజెంట్ మిత్రులు 14,86,851 ఉన్నారు. ఇకపోతే గత మార్చి నాటికి భారతదేశంలో ఉన్నటువంటి 780 జిల్లాలలో 91 ఎల్ఐసి కవర్ చేసింది.ఈ మధ్యకాలంలో భారత దేశ ప్రధానమంత్రి డిసెంబర్ 9వ తారీకు 2024 బీమా సఖి యోజన అని చెప్పి స్కీం తెచ్చారు ఎల్ఐసి లో ఈ స్కీం కింద బీమా సంస్థలో బీమా సఖి ఏజెంట్లు ఇప్పటివరకు 2,60,000 ఐ ఆర్ డి ఏ ద్వారా పరీక్ష రాసి సెలెక్ట్ అయినారు ఇట్టి ఏజెంట్స్ ఇప్పటివరకు 471 120 పాలసీలు చేయడం జరిగింది. అంతేకాకుండా ప్రీమియం కూడా 604.57 కోట్లు కలెక్ట్ చేయడం జరిగినది.అంతేకాకుండా 2025 సంవత్సరానికి అత్యంత విలువైన భారతీయ బ్రాండ్ల టాప్ 10జాబితాలో ఎల్ఐసి నాలుగవ స్థానంలో ఉండడం జీవిత బీమా సంస్థలో పనిచేస్తున్నటువంటి ఎంప్లాయిస్,ఏజెంట్లు గర్వించదగ్గ విషయం అని రంగారావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ క్లాస్ టు క్లాస్ త్రీ ఉద్యోగస్తులు మరియు 100 మంది ఏజెంట్ సోదరులు అదేవిధంగా బీమాసకి సోదరీమణులు ఇట్టి జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరైనారు.

## ఓట్ల చోర్ కు నైతిక బాధ్యత వహిస్తూ మోడీ రాజీనామా చేయాలి

: సిపిఐ జిల్లా కార్యదర్శి బి.బాలకిషన్

– సిపిఐ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**మహబూబ్ నగర్ ఆగస్టు 15 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** అధికారం కోసం ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూనీ చేస్తూ ఎన్నికల వ్యవస్థను విధ్వంసం చేస్తూ వస్తున్న ఓట్ల చోర్ వివాదంపై నైతిక బాధ్యత వహించి ప్రధాని మోడీ తక్షణమే రాజీనామా చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.బాలకిషన్ డిమాండ్ చేశారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయం ఎదుట మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బి.బాలకిషన్ మాట్లాడుతూ మోడీ రాజకీయ విధానాలు ప్రజాస్వామ్య మనుగడకు గొడ్డలిపెట్టుగా మారాయని ధ్వజమెత్తారు. వరుసగా దేశంలో అధికారం కోసం అధికార బలంతో మోడీ సర్కార్ రాజ్యాంగబద్ధంగా స్వయం ప్రతిపత్తి గల ఎన్నికల కమిషన్ ను రాజకీయ కలుషితం చేస్తూ వక్రదారులో అధికారం చేజిక్కించుకోవడం అంశాలపై ప్రతిపక్షాలు గగోలు పెడుతున్న దానిపై వివరణ కూడా ఇవ్వకుండా ఉండడం సమంజసం కాదని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆగడాలు విధానాలు ప్రజాకంఠకంగా మారాయని అన్నారు. 79 ఏళ్ల స్వతంత్ర భారతవనిలో నేటికీ ప్రజల మధ్య ఆర్థిక వైరుధ్యాలు పెరుగుతూనే ఉన్నాయని అన్నారు. స్వాతంత్ర సంగ్రామంలో కమ్యూనిస్టు పార్టీ పాత్ర మరువలేనిదని ఎంతోమంది విప్లవ వీరో కిశోరాలను భరత గడ్డకి అంకితం చేసిందని కొనియాడారు. స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో సామ్రాజ్యవాదం, ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, గ్లోబలీకరణ వ్యతిరేకంగా కార్యకర్తల ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సురేష్, డి.రాము, కె.పద్మావతి, జిల్లా నాయకులు కోటకదిర నరసింహ, గంటల శ్రీనివాస్, చాంద్ పాషా, మహేష్, ఇందిరా, దావిద్, హరి, గుడుభాష తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు మరింత బాధ్యతలు పెంచింది:మల్దకల్ మండల ఇంచార్జ్ తహసిల్దార్ ఝాన్సీ రాణి



**మల్దకల్ ఆగస్టు(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల తహసిల్దార్ కార్యాలయంలో ఇంచార్జ్ తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన ఝాన్సీ రాణి ఉత్తమ అధికారిగా ఎంపిక కావడం పట్ల తనకు మరింత బాధ్యత పెంచిందని వారు తెలిపారు.శుక్రవారం జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఢిల్లీలో సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి,ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,విజయుడు,జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్,ఎస్పీ శ్రీనివాసరావు సమక్షంలో జితేందర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.అందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# నారాయణపేట పోలీస్ పరడే మైదానంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య యువజన క్రీడా సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఆగస్టు15:**79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య యువజన క్రీడా సర్వీసుల శాఖామంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడితూ ఎంతోమంది త్యాగధనుల ప్రాణత్యాగాల వల్ల సిద్ధించిన స్వాతంత్రం నేడు మనం స్వేచ్ఛ వాయువును పీల్చుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి పరిపాలన సాగిస్తున్నదని తెలిపారు. ప్రభుత్వం అమలు చేసిన ఆరు పథకాల వల్ల ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరిందని తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్,ఎస్. పి. యోగేష్ గౌతమ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. శ్రీను, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, మార్కెటింగ్ చైర్మన్ శివారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ విజయ్ కుమార్, అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, ఆర్డీవో రామ్ చందర్, జిల్లా అధికారులు, పరేడ్ కమాండర్ ఆర్ఐ నరసింహ సీ ఐ లు,ఎస్సైలు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తా

గ్రామ బీసీ సంఘం అధ్యక్షులు పలుస కాశయ్య గౌడ్

మార్చాల గ్రామ బీసీ నూతన కమిటీ ఎన్నిక


**కల్వకుర్తి,ఆగస్టు15 (ప్రజా జ్యోతి):** బీసీల హక్కుల కోసం నిరంతరం తోడ్పాటు అందిస్తానని అధ్యక్షులు పలుస కాశయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో బిసి నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా లక్ష్మయ్య, అధ్యక్షులుగా పలుస కాశయ్య గౌడ్, కార్యదర్శిగా పాండు, ఉపాధ్యక్షులుగా గౌసుద్దీన్, శ్రీనివాసులు, శ్రీకాంత్ గౌడ్, శ్రీకాంత్, రామకృష్ణ, రాజశేఖర్, పరమేష్,నరేష్, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య ఉద్యోగం ఆర్థిక రాజకీయాలలో బీసీలకు 42% స్థానిక ఎలక్షన్లలో రిజర్వేషన్లు కల్పించే వరకు పోరాటం చేస్తామన్నారు. బీసీల ఆత్మ గౌరవాన్ని అన్ని కుటుంబాలకు విద్య ఆర్థిక అంశాలలో చేయూత ని ఇవ్వటం కోసమే ఈ నూతన కమిటీ ఏర్పాటు చేశామన్నారు. అందులో భాగంగానే బీసీ నిరుపేద కుటుంబాలకు విద్యాపరంగా ఆర్థిక పరంగా చేయూతని ఇవ్వటం కోసమే మొదటి తీర్మానం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కడల మల్లేష్ యాదవ్, అమ్రాబాద్ సురేష్, నరేష్ గౌడ్, వెంకటయ్య, నిజాముద్దీన్, బాలకృష్ణయ్య గౌడ్, ఆంజనేయులు, రవి, సాయిరాం, ఆవ రవి సాయి ఖాజా, రమేష్, జంగయ్య, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం నర్వ

నర్వలో రేపు పాలవుట్ల ఉత్సవాలు

**నర్వ ఆగస్టు 15(ప్రజాజ్యోతి )** నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ వేణు గోపాల స్వామి దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శనివారం ఉదయం నుండి ప్రత్యేక పూజలతో ఉత్సవాలు ప్రారంభం అవుతున్నాయని నిర్వాహకులు, గోకుల్ సింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు, 16- 08-2025 రోజు అభిషేకంలిఅనంతరం ఉదయం 8:00 గా! గో పూజ కార్యక్రమంఉంటుంది .అలంకరణ ప్రత్యేక పూజలు మరియు రాత్రికి అఖండ బజన తేదీ:-17 ఆదివారం రోజు ఉదయం 11: గా!! ప్రత్యేక పూజలుమధ్యాసం 1:00 గంటలకుఅన ప్రసాదకార్యక్రమం సాయంత్రం 3: 00 గ!! పాలా ఉట్లకార్యక్రమం అనంతరం పల్లకి సేవ మరియు రథోత్సవం 18 సోమవారం రోజు 4:00 గా! బొనకుండం అనంతరం పల్లకి సేవ మరియు రథోత్సవం19 మంగళవారం రోజు రాత్రికి ప్రత్యేక పూజలు మరియు వేణుగోపా



స్వామి వారి ఊయల సేవకావున గ్రామ పెద్దలు, మహిళలు భజనపరులు, వివిధ గ్రామాల ప్రజలు, హిందూ బంధువులు అధిక సంఖ్యలో అందరూ పాల్గొ నాలని కోరారు, నర్వ మండల కేంద్రంలో వందల సంవత్సరాలుగా ఈ శ్రీకృష్ణ దేవాలయంవద్దనిర్మించినటువంటి భారీ ఎత్తున స్థూపాన్ని పాలవుట్ల ఉత్సవాలకు వాడుకుంటారు, పాలవుట్ల రోజు సాయంత్రం గొల్ల యువకులు ఆస్తుపానికి వేలాడదీసిన ఓట్లను ఎంతో వ్యాయామప్రాసాలు పడుతూ, జిగురుతో పూయబడిన స్థూపాన్ని పోటీ పడుతూ ఒకరిపై ఒకరు పాకుతూ ఎట్టకేలకు పైన వేలాడుతున్న పాలవుట్లను తాకి అందుకుంటారు, ఈ పాలవుట్ల పండుగ ఈ ప్రాంతంలో ఎంతో ప్రసిద్ధిగాంచినదిగా కొనసాగుతుంది, ఈ పాలవుట్లను తిలకించుటకు మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి తిలకించడం జరుగుతుంది

## జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర వేడుకలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఆగస్టు15:** నారాయణపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ శుక్రవారం జాతీయ పతాకావిష్కరణ గావించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులకు,సిబ్బంది, విద్యార్థులకు కలెక్టర్ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.శ్రీను, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ జిల్లా అధికారులు, విద్యార్థులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా బృందం వారు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత బుర్ర వీణ కళాకారుడు దాసరి కొండప్ప జాతీయ జెండా పతాకావిష్కరణ



**దామరగిద్ద ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** దామరగిద్ద మండలం పరిధిలోని సజనాపూర్ గ్రామంలో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గ్రామంలో ఉన్నటువంటి అమృత్ సరోవర్ ట్యాంకు ఖాన్ చెరువు కట్టపై పద్మశ్రీ అవార్డు గ్రహీత బుర్ర వీణ కళాకారుడు దాసరి కొండప్ప జాతీయ జెండా పతాకావిష్కరణ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామ నుండి చెరువు వరకు పాఠశాల విద్యార్థులు గ్రామ పెద్దలు అధికారులు ర్యాలీగా వచ్చి పతాక ఆవిష్కర చేసి మొక్కలు నాటడం జరిగిందని ఈసీ సూర్మి రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మధుకిరణ్ స్పెషల్ ఆఫీసర్ సుజాత పంచాయతీ కార్యదర్శి హనుమంతు ఎఫఏ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నారాయణపేట జిల్లా జాగృతి అధ్యక్షునిగా గవినోళ్ళ శ్రీనివాస్



**దామరగిద్ద ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** దామరగిద్ద మండలంలోని బాపనపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గవినోళ్ళ శ్రీనివాస్ ను పలు సామజిక కార్యక్రమాలు చేపట్టినందుకు తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నారాయణపేట జిల్లా జాగృతి అధ్యక్షునిగా నియమించినట్లు గవినోళ్ళ శ్రీనివాస్ శుక్రవారం ఓ ప్రకటన తెలిపారు. ఆయనకు మండలంలోని పలువురు నాయకులు అభినందనలు తెలిపారు.

# చదువుతోనే సమాజంలో గుర్తింపు

**కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్**

**చదువులో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినిలకు నగదు ప్రోత్సాహకం...**



**కల్వకుర్తిఆగస్టు15( ప్రజా జ్యోతి):** విద్యార్థినిలు చదువులో నిర్దిష్ట లక్ష్యాన్ని ఎంచుకొని అధిరోహించినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం పట్టణంలోని మైనార్టీ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ వార్షిక ఫలితాలలో ఉత్తీర్ణత సాధించిన బైపిసి టాపర్స్ సమీరా,యాసమీన్, రాణి, భవ్య,ఎంపీసీ టాపర్స్ హరిణి, సమ్రీన్ మాసూమ్, యాసమీన్ బేగం,ద్వితీయ సంవత్సరం బైపిసి టాపర్స్ ముస్కాన్ ఖాతున్,అక్షయ, అయేషా సిద్ధికా,రెహానా బేగం, ఎంపీసీ టాపర్స్ సమ్రీన్, హన్సిక, ముస్కాన్ లకు శాలువాలతో సన్మానించి కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనార్టీ నాయకుడు మొహమ్మద్ సోపి సమకూర్చిన నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. అనంతరం మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కళాశాల స్థాయి నుంచే నిర్ధిష్ట లక్ష్యాన్ని ఎంచుకోని లక్ష్యాన్ని అధిరోహించిన్నప్పడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తూ, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే గురుకులాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తున్న మౌళిక వసతులను విద్యార్థినులు సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ చంద్రకళ, అధ్యాపక సిబ్బందితో పాటు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మసూద్, మాజీ కౌన్సిలర్లు షేక్ ఏజాస్, బాలునాయక్, చిత్తారి శీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాండురంగారెడ్డి, పుస్తకాల రాహుల్, సంతుయాదవ్, ఆరిఫ్, జిలాని, పడకంటి వెంకటేష్,దున్న సురేష్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నర్వలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

**కార్యాలయాల వద్ద రెపరెపలాడిన జాతీయ జెండా**



**నర్వ ఆగస్టు 15(ప్రజాజ్యోతి )** నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో శుక్రవారం పంద్రాగస్టు ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల వద్ద పాఠశాలల వద్ద, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల వీర వనితల వేషధారణలతో గ్రామా పురవీధుల గుండా భారత్ కి జై స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించమని పలు నినాదాలు చేస్తూ ఉత్సాహంగా జెండా పండుగలను జరుపుకున్నారు, ఈ కార్యక్రమాలలో తాసిల్దార్ కార్యాలయ వద్ద మల్లారెడ్డి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో శ్రీనివాస్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై రమేష్, పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి బుచ్చారెడ్డి, అంబేద్కర్ చౌరస్తా వద్ద శరణప్ప, సింగల్ విండో కార్యాలయం వద్ద చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మండల మహిళా సమాఖ్య వద్ద అధ్యక్షురాలు కవిత, పీహెచ్సీ వద్ద వైద్యాధికారి వెంకటరమణ, బిజెపి క్యాంపు కార్యాలయం వద్ద బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయకులు బంగ్లాల శ్రీకాంత రెడ్డి, గురుకుల బాలికల పాఠశాల వద్ద శిరీష, ప్రతిభా స్కూల్ వద్ద కరస్పాండెంట్ హనుమంత రెడ్డి, సూర్య విద్యా మందిర్ వద్ద సత్యనారాయణ శెట్టి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద విద్యుత్ కేంద్రం వద్ద ఏ ఈ రాజేందర్, తదితర కార్యాలయాలు అంగన్వాడీల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు,

## దామరగిద్ద లాయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

**ం- లాయన్స్ క్లబ్ అధ్యక్షులు శీలం బాసిరెడ్డి**




**దామరగిద్ద ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** దామరగిద్ద మండలంలోని ఆయా గ్రామాల్లో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా దామరగిద్ద లాయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం గడిమునుకన్ పల్లి కానుకుర్తి విఠలాపూర్ ఉల్లిగుండం గత్ప గ్రామాలు శుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకము అని వారి సేవలను గుర్తించి లాయన్స్ క్లబ్ సభ్యులు గ్రామాలలో పనిచేస్తున్నటువంటి పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు రగ్గులు పంపిణీ చేసి దాదాపు 40 మంది పారిశుద్ధ్య కార్మికులను సన్మానించడం జరిగిందని లాయన్స్ క్లబ్ అధ్యక్షులు శీలం బాసిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మండలంలోని ప్రతి గ్రామంలోని పారిశుద్ధ్య కార్మికులను సన్మానించడం జరుగుతుందని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో కార్యదర్శి అశోక్ లైన్స్ క్లబ్ సభ్యులు నారాయణపేట లాయన్స్ క్లబ్ అధ్యక్షులు సరిత హరినారాయణ లాయన్స్ క్లబ్ సభ్యులు రవికుమార్ గౌడ్ భీమయ్య గౌడ్ తిప్పన కనికిరెడ్డి నరసప్ప వెంకట్ రెడ్డి తమ్మలి వెంకట్ రాములు సుభాష్ లాయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న విద్యార్థుల వేషధారణ..



**దేవరకద్ర ఆగస్టు 15 ప్రజాజ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అనుష కాన్వెంట్ హైస్కూల్ విద్యార్థులు వివిధ రకాల సంబంధించి విషధారణ అక్కడున్నవారిని ఎంతో ఆకట్టుకున్నది. తదుపరి విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మణెమ్మ తిప్పారెడ్డి, ఉపాధ్యాయులు విశ్వప్రభ సరస్వతి జగదీశ్వరమ్మ కల్పన బిందు ఇందు సమీనా మంజుల మమత రవిబాబు బాబా విద్యార్థులు పాల్గొన్నారు.

## రెయిన్బో పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఆపరేషన్ సింధూర్ వేషధారణలో రెయిన్బో పాఠశాల విద్యార్థులు**



**దామరగిద్ద ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):** దామరగిద్ద మండల కేంద్రంలోని శుక్రవారం రెయిన్బో పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు ఆపరేషన్ సింధూర్ లో అత్యంత ధైర్య సాహసలతో ఉగ్ర మూకలను మట్టు బెట్టి జాతికి వీర తిలకం దిద్దిన లేడీ లయన్స్ వేషధారణలతో రెయిన్బో పాఠశాల విద్యార్థులు ఆకట్టుకున్నారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరణ చేసి ఒకరికొకరు మిఠాయి పంచుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గోపనపల్లి లో లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ..




**దేవరకద్ర ఆగస్టు 15 ప్రజాజ్యోతి** మండల పరిధిలోని గోపన్ పల్లి గ్రామంలో 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం గ్రామంలో రేషన్ కార్డు పంపిణీ జరిగింది. రేషన్ కార్డులు గత పది ఏళ్లలో ఎవరు ఇవ్వలేని రేషన్ కార్డులు మన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రేషన్ కార్డులు ఇవ్వడం జరిగింది. రేషన్ కార్డు వచ్చిన లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కుమ్మరి రాంబాబు సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి కోట్ల శ్రీకాంత్ రెడ్డి రేషన్ డీలర్ కోమటి బుచ్చయ్య శెట్టి కోట్ల అక్షయ్ కుమార్ అనంత రాజారెడ్డి రాము యువకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా.. ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కొప్పునూర్ ఎస్సీ హాస్టల్లో జాతీయ పతాకం ఎగురవేస్తున్న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి.



**చిన్నంబావి మండలం. (ప్రజాజ్యోతి) ఆగస్టు 15** చిన్నంబావి :మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, రవీందర్ రెడ్డి జాతీయ పతాకం ఎగురవేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ–మన దేశంలో ప్రతి రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతాలలో ఆగష్టు 15 న స్వాతంత్ర దినోత్సవం జరుపు కుంటాము. పరాయిపాలకుల నుంచి విముక్తి కలిగించి మన దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చిన సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకుంటాము. ఈరోజు ఢిల్లీ లోని ఎర్రకోటలో ప్రధానమంత్రి, వివిధ రాష్ట్రాలలో ఆయా ముఖ్యమంత్రులు, జిల్లాలలో కలెక్టర్లు, మంత్రులు, వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలలోసంబంధిత అధికారులు జాతీయ పతాకం ఎగురవేస్తారు. దేశ రాష్ట్రపతి, ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కలెక్టర్లు పవిత్ర స్వాతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత, ఇంతవరకు సాధించిన విజయాల గురించి ప్రస్తావిస్తారు. మన దేశానికి పరాయి పాలకుల నుంచి విముక్తి పొంది స్వాతంత్రం సంపాదించుకున్న త మాత్రాన సరిపోదు. మనం సాధించవలసింది ఇంకా ఎంతో ఉంది.ముఖ్యంగా బీదరికం, నిరుద్యోగం, ఆకలి చావులు, అనారోగ్యం, నిరక్షరాస్యత, అంటరానితనం వంటి అనేక రుగ్మతలను రూపు మాపెందుకు ప్రభుత్వాలు తమ వంతు కృషి చేయాలి.అప్పుడే మన దేశానికి నిజమైన స్వాతంత్రం వచ్చినట్టు అన్నారు.మన దేశంలో ఎన్నో పండుగలు రావొచ్చు. కానీ, కుల, మత, ప్రాంత, బాషా బేదాలు లేకుండా ప్రతి ఒక్కరు కలిసి, మెలసి. జరుపుకునే అతి పెద్ద పండగ ఇది. దేశంలోని ప్రతి వాడలో వినిపించే దేశభక్తి గీతాలతో ప్రతి భారతీయుడు పులకరిస్తాడు. ఇకముందు కూడా మన భారతీయులమందరం కుల, మతాలకు అతీతంగా కలసి, మెలసి ఉందాము. మన ఐక్యమత్యాన్ని, సంస్కృతిని ప్రపంచ దేశాలకు చాటిచెబుదాం. బావి తరాలకు స్ఫూర్తినిద్దాం.జైహింద్.జై భారత్ అంటూ ప్రసంగం ముగించారు. అనంతరం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన, ఉపన్యాసం, క్విజ్, వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. తరువాత విద్యార్థులకు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీ నాయకులకు, ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమ లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి తో పాటు, విద్యార్థులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు గ్రామ ప్రజలు తదితరు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణ శకటానికి మొదటి బహుమతి



**మహబూబ్ నగర్ ఆగస్టు 15 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) 79 వ** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రం లో పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో వివిధ శాఖలు తమ ప్రగతిని ప్రతిబింబిస్తూ శకటాలు ప్రదర్శించారు. ఈ శకటాల ప్రదర్శనలో గృహ నిర్మాణ శాఖ ప్రదర్శించిన ఇందిరమ్మ ఇండ్లు లైవ్ డెమో మొదటి బహుమతి గెలుచుకుంది. వైద్య ఆరోగ్య శాఖ, మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ శకటాలకు సంయుక్తంగా రెండవ బహుమతి ప్రకటించారు. అటవీ శాఖ శకటానికి మూడవ బహుమతి ప్రకటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా గృహ నిర్మాణ శాఖ పి.డి.వైద్యం భాస్కర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె.కృష్ణ, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, అటవీ శాఖ అధికారి సత్యనారాయణ లు బహుమతి అందుకున్నారు. మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ చెక్కులు పంపిణీ పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన 79 వ స్వాతంత్ర్య జూపల్లి కృష్ణా రావు మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ కింద 10 కోట్ల 50 లక్షల రూ ల చెక్కును,స్త్రీనిధి ద్వారా 11 కోట్ల 75 లక్షల చెక్కును మహిళా సంఘాలకు అంద చేశారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసుకుంటున్న లబ్ధిదారులకు 20 కోట్ల విలువ గల చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఎం.పి. డి కె .అరుణ మహబూబ్ నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి. డి.జానకి, ఇలా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంఘటన స్థలాన్ని పరిశీలించిన జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి

**ప్రజా జ్యోతి ఆగస్టు 15 మాచారం సమీపంలో బస్సు ప్రమాదం ముగ్గురు మృతి..** మాచారం సమీపంలోని జాతీయ రహదారిపై ఈరోజు ఉదయం ఒక ట్రావెల్ బస్సు ప్రమాదానికి గురైంది. అదే మార్గంలో ప్రయాణిస్తున్న జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఈ ఘటన గమనించి, వెంటనే తన వాహనాన్ని ఆపి సంఘటన స్థలాన్ని స్వయంగా పరిశీలించారు. మృతి చెందిన వారిలో ట్రావెల్ బస్సు డ్రైవర్, ఇద్దరు ప్రయాణికులైన కూకట్ పల్లి కి చెందిన అత్తా కోడళ్ళు లక్ష్మీదేవి, రాధిక అక్కడికక్కడే మృతిచెందారు.




# కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 15:**ఇటిక్యాల ఎస్ ఐ కే. రవి తెలిపిన వివరాలు గోపాలపేట మండలం ఎదుట్ల గ్రామానికి చెందిన నిరాడి సాయిబాబు వయస్సు :39 సం" 12.08.2025 తిరుపతి కి వెళ్తున్న అని తన భార్య కు చెప్పి హైదరాబాద్ నుండి బయలుదేరాడు. కానీ ఎర్రవల్లి గ్రామ సమీపంలో హెచ్ పీ పెట్రోల్ బాంక్ వెనకాల ఉన్న చెట్టుకు తాడుతో సాయిబాబు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.మృతి కి గల కారణం కుటుంబ సమస్యలు మరియు ఆర్థిక ఇబ్బంది వల్ల మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య లక్ష్మి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఇటిక్యాల ఎస్ ఐ కే.రవి తెలిపారు.

# రెపరెపలాడిన జాతీయ జెండా..

మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలతో నివాళులర్పించి, ప్రాథమిక పాఠశాల.ప్రధానోపాధ్యాయురాలు ఏ. అలివేలు హెచ్ఎమ్, రవణమ్మ





**చిన్నంబావి మండలం (ప్రజాజ్యోతి) ఆగస్టు 15** మండలం. పరిధిలోని పెద్ద మారూర్ గ్రామంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శు క్రవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రాథమిక పాఠశాలలో మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు పాఠశాల. ప్రధానో పాధ్యాయురాలు ఏ. అలివేలు ఈ సందర్భంగా మాట్లాడుతూ 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలతో నివాళులర్పించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో తమ ప్రాణాలను త్యాగం చేసిన మహనీయుల నుండి యువత స్ఫూర్తి పొందాలని, ఆ స్ఫూర్తితో నవభారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఆ మహనీయుల కృషి వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా భవిష్యత్ తరాల అభివృద్ధి కోసం జరిగిందని, వివక్షలకు తావులేని సమాజ నిర్మాణమే వారికి మనం అందించే నిజమైన నివాళి అవుతుందని అన్నారు. అదే విధంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఈ సదుపాయాలను పెద్ద మారూర్ గ్రామానికి చెందిన స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్, కె. జగన్ మోహన్ పాఠశాలకు విద్యార్థులకు,టై,బెల్ట్, ఐడి కార్డు పంపిణీ చేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధిరాలు ఏ.అలివేలు ఈ వస్తువులను విద్యార్థుల చేతికి అందించారు. అలాగే బయో సైన్స్ టీచర్. రత్నయ్య గారు నలుగురు విద్యార్థులకు షూలు అందజేసి విద్యా ప్రోత్సాహం కల్పించారు. ఈ సందర్భంలో ఉపాధ్యాయురాలు ,అలివేలు మాట్లాడుతూ, "విద్యార్థుల అభివృద్ధి కోసం ముందుకు వచ్చిన దాతలకు పాఠశాల తరపున కృతజ్ఞతలు" తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు ఏ, అలివేలు, షబానా, బేగం శివలీల, పుష్ప పార్వతమ్మ, గణేష్, జెడ్పిహెచ్ఎస్. హెచ్ఎం, రమణమ్మ భరత్ కుమార్ నాయక్. రత్నయ్య రాములు ఫీటు యాదయ్య గౌతం, శ్యామల హసీనా అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు

# నియోజకవర్గంలో ఫ్లోరైడ్ సమస్య ఉండకూడదు

ప్రతి తండాలో రక్షిత త్రాగునీటి శుద్ధికేంద్రాల ఏర్పాటుకు కృషి

– ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**కల్వకుర్తి ఆగస్టు15(ప్రజా జ్యోతి):** కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఫ్లోరైడ్ సమస్య లేకుండా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్షిత మంచినీటి ప్లాంట్లను ఏర్పాటుకు కృషి చేస్తానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ తండాలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో రూ.1,50,000లతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. శుక్రవారం తర్నికల్ తండాలో పర్యటించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తండాలో గత పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు రక్షిత త్రాగునీటికై ఐక్యత ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత త్రాగునీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తర్నికల్ తండా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రక్షిత త్రాగునీటిని అందించడం జరిగిందని, ప్రతి తండాలో కూడా ముఖ్యంగా రక్షిత త్రాగునీటి సమస్య ఉందని, ఫ్లోరైడ్ నీటి వలన దీర్ఘకాలిక సమస్యల బారిన పడుతున్నారని, నా లక్ష్యం ప్రతి మారుమూల తండాలో ఫ్లోరైడ్ సమస్యను అధిగమించేందుకు ఐక్యత ఫౌండేషన్ సహకారంతో ఉచిత రక్షిత త్రాగునీటి వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రతి తండాను, ప్రతి గ్రామాన్ని పూర్తిగా ఫ్లోరైడ్ రహితంగా మార్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. అలాగే తండాలో నిర్మాణంలో నూతన దేవాలయాన్ని సందర్శించి అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు మా తండాకు సురక్షితమైన త్రాగునీటిని అందించి, గ్రామ ప్రజల ఆరోగ్యంతో పాటు.. నిర్మాణంలో ఉన్న దేవాలయానికి సహకారానికి ముందుకొచ్చి అన్ని రకాలుగా తండా అభివృద్ధికి సహకారం అందిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, సీనియర్ నాయకులు పవన కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు సోమ్లు నాయక్, రాజు నాయక్, దీప్ల నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు రాజునాయక్, గోపాల్, చిన్నా, వినోద్, గణేష్, మునియా, తులసి రామ్, ప్రవీణ్, వినోద్, పవన్, ఆనంద్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా బ్యాగుల పంపిణీ..



**దేవరకద్ర ఆగస్టు 15 ప్రజాజ్యోతి** దేవరకద్ర మండల పరిధిలోని జీనుగురాల గ్రామంలో శుక్రవారం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు సిరి ఫౌండేషన్ వారు ఉచితంగా బ్యాగులను అందజేశారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సిరి ఫౌండేషన్ వారు తల్లిదండ్రులు లేని విద్యార్థులకు ఉచితంగా బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిరి ఫౌండేషన్ అధ్యక్షులు విజయ్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు త్వరలోనే అందరికీ వాటర్ బాటిల్ లను పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సాంస్కృతిక ప్రదర్శనలను నిర్వహించారు. అనంతరం వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను గ్రామ స్పెషల్ ఆఫీసర్ కిషన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరి ఫౌండేషన్ సలహాదారులు బాదం ప్రవీణ్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి పరుశురాములు, మాజీ సర్పంచులు సుదర్శన్ గౌడ్, నాగరాజు, ప్రవీణ్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వేంకటేశ్వరాచారి, ఉపాధ్యాయులు వేంకటేశ్వరమ్మ, అశోక్ కుమార్, బాదేపల్లి విజయలక్ష్మి, పి.నాగరాజు, భీంపల్లి శ్రీకాంత్, విద్యాధర్ రెడ్డి, టి. విజయలక్ష్మి, శోభిత, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో ముఖ్య అతిథిగా రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు డా.చారకొండ వెంకటేష్...



**వెల్దండ (ప్రజా జ్యోతి) ఆగస్టు 15:** వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో ముఖ్యఅతిథిగా రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు డాక్టర్ చారగొండ వెంకటేష్ పాల్గొన్నారు. జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుంది అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు డాక్టర్లులు, ఇంజనీర్లులు వంటి అనేక ఉన్నత, ప్రభుత్వ రాజకీయ రంగాలలో ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చంద్రుడు ఇంచార్జ్ హెచ్ఎం రాజశేఖర్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సృజన, ఉపాధ్యాయులు, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బాణావత్ శంకర్ నాయక్, నాయకులు, కాయతి కిషోర్ రెడ్డి, కాటిక రామస్వామి, గోరటి శ్రీనివాస్, పోలె రాజు, సీత పెద్దయ్య, నెంట రాజు తక్కెళ్ళపల్లి శేఖర్, రాఘవేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జక్కుల మల్లేష్, అంజయ్య, తక్కల్లపల్లి జగన్, పల్లె అదర్స్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా జ్యోతి (ప్రతీనిధి) ఆగస్టు 15 రాజాపూర్ మండల్ ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలోని ముఖ్య కూడలి చౌరస్తాలో ఘనంగా నిర్వహించడం జరిగిందిలి ఈ కార్యక్రమంలో ఏబీవీపీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు,మండల నాయకులు యువజన సంఘం నాయకులు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు, పాల్గొనడం జరిగింది

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

-రిపేరెపలాడిన మువ్వన్నెల జెండా



**నాగర్ కర్నూల్: ఆగస్ట్ 15 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ నియోజకవర్గం లో శుక్రవారం 79వ,స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.జిల్లా కేంద్రంలో తోపాటు నియోజకవర్గం లోని వివిధ మండల కేంద్రాల్లో, గ్రామాలలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ప్రయివేట్ విధ్యా సంస్థలలో, అంగన్ వాడికేంద్రాల్లో,గ్రామ పంచాయతీ కార్యాలయాల లో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి స్వాతంత్ర్య దిన వేడుకలను నిర్వహించారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయం రాధాకృష్ణ భవన్లో 79వ భారత దేశ 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయం రాధా కృష్ణ భవన్ లో సంఘం సభ్యులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాడూరు మండల పరిధిలోని యంగంపల్లి, లింగంపల్లి ప్రాథమిక పాఠశాలలలో జాతీయ జెండాను ఎగరవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జాతీయ బి సి సంఘం కార్యాలయంలో ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు కాళ్ళ నిరంజన్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య దిన వేడుకలను నిర్వహించారు.నాగర్ కర్నూల్ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో పంచాయతీ సెక్రటరీ రాజేందర్ రెడ్డి,గుడిపల్లి గ్రామ పంచాయతి కార్యాలయం లో సెక్రటరీ సంధ్యా రాణి జాతీయ జెండాను ఎగవేశారు. బిజినపల్లి మండలంలోని లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైధ్యాధికారి డాక్టర్. ప్రసన్న జాతీయ జెండాను ఆవిష్కరించారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి నివాసంలో బి.ఆర్.ఎస్ నాయకులు తిమాజీపేట్ పండు ఆధ్వర్యంలో జాతీయజెండా ను ఆవిష్కరించారు.

# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాన్స్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి




కల్వకుర్తి ఆగస్టు 15 ప్రజా జ్యోతి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని గాంధీనగర్లో మైసమ్మ 11వ వార్షికోత్సవ సందర్భంగాఅమ్మవారి దర్శనం చేసుకొని, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ. అమ్మవారి ఆశీస్సులతో కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని కోరుకుంటూ, అమ్మవారి వార్షికోత్సవ పూజా కార్యక్రమానికి ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, శ్రీకాంత్, రాజేందర్, రాములు, రమేష్, రవిగౌడ్, మధుసుదన్ రెడ్డి, కృష్ణయ్య,రాఘవేందర్ గౌడ్, చింటూ, సాయి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరు దైవ అనుగ్రహం పొందాలి....

బీజేపీ జాతీయ బీసీ కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి...

కల్వకుర్తిలో ఘనంగా మైసమ్మ దేవాలయ వార్షికోత్సవం.



**కల్వకుర్తి ఆగస్టు 15( ప్రజా జ్యోతి):** ప్రతిఒక్కరూ దైవ అనుగ్రహం పొందాలని బీసీ కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని గాంధీనగర్ కాలనీ మైసమ్మ దేవాలయం 11వ వార్షికోత్సవ కార్యక్రమంలో జాతీయ బీసీ కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి లక్ష్మీ గణపతి హెూమం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ చైర్మన్లు రాచోటి శ్రీశైలం, ఎడ్మ సత్యం, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు బోడ నర్సింహ, కార్యదర్శి రాంభూపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గన్నోజు బావిదేవ్, సీనియర్ నాయకులు కృష్ణగౌడ్, రవిగౌడ్, రాఘవేందర్ గౌడ్, శేఖర్ రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు మెకానిక్ రాములు, శ్రీకాంత్, మధుసూదన్ రెడ్డి, లక్ష్మీనరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ వ్యాపారవేత్తకు అరుదైన గౌరవం....

ఎర్రకోట నుండి ఆహ్వానం అందుకున్న యువ పారిశ్రామికవేత్త మహేష్ గోగర్ల..

ప్రధాని చేతుల మీదుగా అవార్డు అందుకోనున్న మిక్కీ ఫౌండర్...

మిక్కీ రాష్ట్ర అధ్యక్షులు తక్కెళ్ళ విప్లవ్ చంద్ర గాంధీ



**కల్వకుర్తి ఆగస్టు 15( ప్రజా జ్యోతి ):** మిక్కీ మాదిగ ఇండస్ట్రియల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ఫౌండర్ మహేష్ గోగర్లకు అరుదైన గౌరవం దక్కింది... 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎర్రకోట నుండి మన షు ప్రైవేట్ లిమిటెడ్ అధినేత మహేష్ గోకర్లకు ఆహ్వానం అందింది. శుక్రవారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి యువ పారిశ్రామికవేత్త గోగర్ల మహేష్ కు అవార్డు దక్కడం అభినందనీయమని తెలుగు రాష్ట్రాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మిక్కీ రాష్ట్ర అధ్యక్షుడు తక్కల్ల విప్లవ చంద్ర గాంధీ, ప్రధానకార్యదర్శి బుడుమ ఉమాపతి,మిక్కీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ నాగేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నూతనంగా వ్యాపారవేత్తలుగా రాణిస్తున్న 100 కంపెనీలను ఉత్తమ ఏంటర్ ఫెన్యూర్ అవార్డుకు కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిందని వారు అన్నారు. 100 స్టార్ట్ ఆఫ్ కంపెనీలో తెలుగు రాష్ట్రాల నుంచి మన షు స్టార్ట్ అఫ్ కంపెనీ ఎంపిక కావడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో మిక్కీ మాదిగ ఇండస్ట్రియల్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ మాదిగ సామాజిక వర్గం వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తుందని వారన్నారు. అనతి కాలంలోనే నూతన వ్యాపారవేత్తగా ఎదిగిన మన షూ అధినేత మహేష్ గోగర్లను ఆదర్శంగా తీసుకొని యువత పారిశ్రామిక రంగంలో రాణించాలని మిక్కి రాష్ట్ర అధ్యక్షుడు విప్లవ్ గాంధీ, ప్రధానకార్యదర్శి ఉమాపతి ఆకాంక్షించారు...

## కల్వకుర్తిలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

మున్సిపాలిటీలోజెండా ఎగరేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):** 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను కల్వకుర్తిలో మాజీ ప్రజా ప్రతినిధులు ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి మున్సిపాలిటీ తో పాటు పలు వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు స్టీల్ పాల క్యాన్ల పంపిణీ...



**వెల్దండ (ప్రజా జ్యోతి) ఆగస్టు 15:** వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామంలో 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విజయ పాల ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షులు ధ్యాప రాఘవరెడ్డి ఆధ్వర్యంలో పాడి రైతులకు స్టీల్ పాల క్యాన్లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జై జవాన్ – జై కిసాన్ నినాదం ఆదర్శంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో దేశ రక్షకులైన జవాన్లను, దేశ పోషకులైన రైతులను గౌరవించడం మన బాధ్యత అన్నారు. సన్ ఈ కార్యక్రమంలో పాల ఉత్పత్తి దారుల సంఘం సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## కొప్పునూర్ ప్రాథమిక పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా

ఆకట్టుకున్న విద్యార్థుల వేషధారణ..

చిన్నంబావి మండలం పరిధిలోని



కొప్పునూర్ ప్రాథమిక పాఠశాల 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి ఉత్సాహంతో నిర్వహించబడ్డాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుకలి శివరాముడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, వారి కృషి గురించి ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. ఉపాధ్యాయుడు మధు ఆధ్వర్యంలో విద్యార్థులు దేశభక్తి గీతాలు పాడి, ప్రసంగాలు, పాటలు, నృత్యాలతో వేడుకను మరింత రంజింపజేశారు. కార్యక్రమానికి గ్రామ పెద్దలు, అంగన్వాడీ కార్యకర్తలు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై దేశభక్తి ఉత్సాహాన్ని పంచుకున్నారు.

## 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పెద్ద మారూర్ లో ఘనంగా వేడుకలు

చిన్నంబావి,మండల పరిధిలోని పెద్ద మారూర్ గ్రామంలోని 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఈ రోజు ఉదయం దేశభక్తి ఉత్సాహంతో ఘనంగా జరిగాయి. గ్రామ ప్రజలు, పాఠశాల విద్యార్థులు, స్థానిక పెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దేశభక్తి గీతాల నినాదాలు గ్రామం అంతా మార్మోగించాయి.ఉదయం 9 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరణ జరిగింది. పంచాయతీ కార్యదర్శి బి. శ్రీనివాసులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, అందరితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "మన స్వాతంత్ర్యం అనేది అనేకమంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలితం. మనం ఈ స్వేచ్ఛను కాపాడుకోవడం కోసం ఐక్యంగా ఉండి దేశ అభివృద్ధికి కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు. జాతీయ గీతాన్ని ఆలపించిన విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేసి ప్రోత్సహించారు. ఈ



కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కల్వకోల్ ఉషనయ్య, హనుమంతరావు, ఎస్. శ్రీనివాసులు, రమణయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, వాచర్లు, విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ బీజేపీ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీగా జగ్గారి శ్రీధర్ రెడ్డి ఘనంగా సన్మానశీ

**చిన్నంబావి,మండలం (ప్రజాజ్యోతి) ఆగస్టు 15** నాగర్‌కర్నూల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన జగ్గారి శ్రీధర్ రెడ్డి గారికి చిన్నంబావి మండలంలో ఘనంగా సన్మానం జరిగింది. మండల బీజేపీ అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, రాష్ట్ర బీజేపీ నాయకుడు కురువ చిన్న మల్లయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు విశేషంగా పాల్గొన్నారు. సన్మానం స్వీకరించిన శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్‌రావు, జిల్లా అధ్యక్షుడు నరేంద్‌రావు, కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఎల్లేని సుధాకర్‌రావు, రాష్ట్ర జిల్లా నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, ఎలాంటి విభేదాలు లేకుండా అందరితో కలసి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ సన్మానాన్ని ఏర్పాటు చేసిన బొగ్గు కురుమయ్య, కురువ చిన్న



మల్లయ్య, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, అభిమానులు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు

## నర్వ పాఠశాలకు పూర్వ విద్యార్థు లు ప్రింటర్ వితరణ

**నరు ఆగస్టు 15 (ప్రజాజ్యోతి )** జిల్లా నర్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 2010-11 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు 23,000/- రూపాయలు విలువైన ప్రింటర్ ను పాఠశాలకు విరాళంగా అందించారు. 79 వ స్వాత్రంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమం గోడల హరీష్ ఆధ్వర్యంలో వారి మిత్ర బృందం ప్రధానోపాధ్యాయులు పి. మధుసూదన్ గారికి అందజేశారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ గారు



మాట్లాడుతూ విద్యార్థుల సౌలభ్యం కోసం ప్రింటర్ అవసరమని కోరిన వెంటనే బహుకరించిన 2010-11 పూర్వ విద్యార్థులకు పాఠశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న గ్రామస్తులు, వారు చూపిస్తున్న ఆదరాభిమనాలు, మా విద్యార్థుల చదువుకు ఇస్తున్న ప్రోత్సాహం మరువలేనిది అన్నారు. విద్యార్థులందరూ మంచి చదువులు చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకొని తాము చదువుకున్న పాఠశాలకు, గ్రామానికి సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు మధుసూదన్, ఉపాధ్యాయులు మల్లేష్, మన్యం, రాజు, ప్రకాష్, శ్రీశైలం, శ్రీనివాసులు, మురళి ప్రసాద్, విజయలక్ష్మి, స్నేహ, అబ్దుల్ సలీం, సురేష్, స్వరూప, పూర్వ విద్యార్థులు భార్గవ్, నరేష్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులను ప్రోత్సహించడం నా బాధ్యత

-మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి



**నాగర్ కర్నూల్ (టౌన్) : ఆగస్ట్ 15 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లాకేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం తాడూరు మండలం గోవిందాయపల్లికి చెందిన శివ అనే విద్యార్థికి మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ చదువుతున్న శివ కు కాలేజీ ఫీజు కోసం 1 లక్ష 40 వేల చెక్కును శివ తండ్రి ఎల్లయ్యకు అందించారు. ఈ సందర్భంగా మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించడం తన సామాజిక బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు.

## చేనేత కార్మికుడు నీలి నాగరాజు పార్థివదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన ఎమ్మెల్యే



**గద్వాల ఆగస్టు15(ప్రజా జ్యోతి ప్రతినిధి):** గద్వాల జిల్లా కేంద్రంలోని గంజిపేటకు చెందిన చేనేత కార్మికుడు నీలి నాగరాజు శుక్రవారం మృతి చెందారు ఈ విషయం తెలిసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని అతని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. ఎమ్మెల్యే వెంట మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్లు మురళి, నాయకులు తెలుగు గోవిందు, బంగి సుదర్శన్, రిజ్వాన్, సంగాల నర్సింహులు, కురుమన్న, రామాంజనేయులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బునాదిపురం గ్రామంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**పెబ్బేరు ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)బీ** బునాదీపురం గ్రామంలో అంగన్వాడీ కేద్రం గ్రామ స్కూల్ మరియు గ్రామ పంచాయతీ దగ్గర జాతీయ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు 79 స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వాతంత్ర కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు యువకులు సెక్రటరీ గారు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ కళాకారులకు ప్రోత్సాహం

-మంత్రి చేతుల మీదుగా డీజే పాట విడుదల



నర్వ ఆగస్టు15( ప్రజాజ్యోతి )ఃమక్తల్ నియోజకవర్గం, నర్వ మండలం కల్వాల గ్రామానికి చెందిన ప్రతిభావంతుడైన కే మల్లేష్ తన సొంత యూట్యూబ్ ఛానెల్ అయిన ఎమ్ టీవీ మ్యూజిక్ ద్వారా రూపొందించిన డీజే పాటను రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మల్లేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంతాల కళాకారులు, పాటలను ప్రోత్సహించడం ఎంతైనా అవసరం అని మంత్రి పేర్కొన్నారు. అలాగే కల్వాల వంటి చిన్న గ్రామం నుండి జానపద పాటలను నిర్మించే స్థాయికి మల్లేష్ ఎదగడం గొప్ప విషయమని ప్రశంసించారు. ఎమ్ టీవీ మ్యూజిక్ ఛానెల్ ద్వారా విడుదలైన ఈ డీజే పాట మంచి ప్రజాదరణ పొంది, ఎక్కువ వ్యూస్ సాధించాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ పాట గ్రామీణ ప్రతిభకు ఒక మంచి ఉదాహరణగా నిలిచింది. ఈ పాట విడుదల కార్యక్రమంలో ఊట్కూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యజ్ఞేశ్వర్ రెడ్డి, నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి చెన్నయ్య సాగర్, ఉపాధ్యక్షుడు శరణ్, నాయకులు వెంకటేష్ గౌడ్, కోరం మహేష్ గౌడ్, కల్వాల గ్రామ నాయకుడు బి నర్సిములు, చంద్రకాంత్(బబ్లూ), యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధన్వాడ లో ఘనంగా చిట్టెం నర్సిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి 21 వర్ధంతి వేడుకలు



ధన్వాడ ఆగస్టు 15 (ప్రజా జ్యోతి) నారాయణపేట్ జిల్లా ధన్వాడలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి తన కుమారుడైన చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డి 21వ వర్ధంతి కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని చిట్టెం నర్సి రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు ఈ కార్యక్రమం లో ఎంపీ డీకే అరుణ ఎమ్మెల్యే పర్ణికారెడ్డి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు జిల్లా భాజపా అధ్యక్షుడు సత్య యాదవ్ వివిధ పార్టీ ల నాయకులు తదితరులు పాల్గొన్నారు 2005 చిట్టెం నర్సిరెడ్డి చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డి నక్సలైట్ల కాల్పుల్లో మృతి చెందారు తండ్రి చిట్టెం నర్సిరెడ్డి సోదరుడు వెంకటేశ్వర్ రెడ్డి సమాధుల వద్ద శ్రద్ధాంజలి ఘటించిన ఎంపీ డి కే అరుణ వారి కుటుంబ సభ్యులు తండ్రి సోదరుడితో తమ జ్ఞాపకాలను స్మరించుకున్న ఎంపీ డీకే అరుణ వారి కుటుంబ సభ్యులు అనంతరం గ్రామస్థులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు ఎంపీ డి కే అరుణ మాట్లాడుతూ చిట్టెం నర్సిరెడ్డి ప్రజా సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేశారు అని రాజకీయంగా తండ్రి చూపిన బాటలో నడుస్తూ తండ్రి ఆశయాలను ప్రజాసేవలో కొనసాగిస్తాం అని ఎంపి డి కే అరుణ అన్నారు

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థుల 50 వేల విలువైన టేబుళ్లు, కుర్చీలు విరాళం





చిన్నంబావి మండలం, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి): బెక్కెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా 2004%-05 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు తమ పాఠశాల పట్ల కృతజ్ఞతా భావంతో ముందుకు వచ్చి, పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించారు. ఈ ఏడాది జనవరిలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాఠశాల హెచ్.ఎం. శ్రీమతి వి. విజయ వర్ధినిని శాలువాతో సన్మానించిన ఈ పూర్వ విద్యార్థులు, ఇప్పుడు యాభై వేల రూపాయల విలువైన 5 టేబుళ్లు, కుర్చీలు విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా.ప్రధానోపాధ్యాయురాలు వి. విజయ వర్ధిని మాట్లాడుతూ, "పూర్వ విద్యార్థులు ఇలాంటి విధంగా పాఠశాల అభివృద్ధికి తోడ్పడటం ఎంతో ప్రశంసనీయం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రైడే -డ్రై డే సందర్భంగా హాస్టల్లో ఎక్కడ నీళ్లు నిలువ లేకుండా శుభ్రం చేయిస్తున్న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి.

౹"ఫ్రైడే – డ్రై డే" కార్యక్రమం

కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్‌లో శుభ్రతా కార్యక్రమం



చిన్నంబావి, మండలం. (ప్రజాజ్యోతి) ఆగస్టు 15 "ఫ్రైడే – డ్రై డే" కార్యక్రమం భాగంగా శుక్రవారం కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్‌లో శుభ్రతా కార్యక్రమం నిర్వహించారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో వర్కర్స్ ద్వారా హాస్టల్ లోపల, బయట పరిసరాలను శుభ్రపరిచి, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, "మన వనపర్తి జిల్లా కలెక్టర్ గారు అందరి ఆరోగ్యం కాపాడాలనే ఉద్దేశంతో ఈ 'ఫ్రైడే – డ్రై డే' కార్యక్రమాన్ని ప్రారంభించారు. కేవలం హాస్టల్లోనే కాకుండా, మన ఇంట్లో కూడా ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. అలాగే పనికిరాని పాత టైర్లు, ఉపయోగం లేని వస్తువులు ఊరికి దూరంగా పారవేయాలి. దోమలు, ఈగలు రాకుండా జాగ్రత్త పడితే మన ఆరోగ్యం మనమే కాపాడుకున్నట్లవుతుంది" అని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు, వర్కర్స్ నరేష్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన జాతీయ జెండాలు



వెల్దండ( ప్రజా జ్యోతి) ఆగస్టు 15 : వెల్దండ మండలంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు ప్రభుత్వ కార్యాలయంలో ప్రైవేటు స్కూళ్లలో యువజన సంఘాలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులను స్మరించు కున్నారు. వారు చూపిన బాటలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తాసిల్దార్ కిరణ్ కుమార్,భూపతి రెడ్డి, మోతిలాల్ నాయక్,పర్వత్ రెడ్డి, బచ్చు రామకృష్ణ, సంజయ్ కుమార్ యాదవ్, విజేందర్ రెడ్డి,చంద్ర మోహన్ రెడ్డి,మట్ట వెంకటయ్య గౌడ్, శేఖర్ ముదిరాజ్ వెంకట య్య గౌడ్,శంకర్ నాయక్,రాజేందర్ రెడ్డి,కార్తురాం,రామ చంద్రయ్య, జంగయ్య యాదవ్, పుల్లయ్య,ఎర్ర శీను ముదిరాజ్, మల్లేష్, దేవేందర్, రాఘవేందర్ రెడ్డి, ఎండి రషీద్, హనుమంత్, శ్రీనువాస్, అనిల్, లింగం, నిరంజన్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## భారత స్వాతంత్ర్య పోరాటం ఒక అలుపెరగని పోరాటం

-సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని: భారత స్వాతంత్ర్య పోరాటం ఒక అలుపెరగని పోరాటమని, ఎందరో త్యాగాలకు ప్రతీక అని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మంథని సహకార సంఘం కార్యాలయ ఆవరణలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ఎందరో త్యాగాలకు ప్రతీక మనం జరుపుకుంటున్న స్వాతంత్ర దినోత్సవం అని అన్నారు. అహింస సిద్ధాంతాన్ని నమ్మి ఏకతాటిపై నడిపించిన గాంధీ కోట్లాది మంది భారతీయుల్లో స్ఫూర్తిని నింపారన్నారు. సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్ గురు వంటి ఎందరో యోధులు వారి ప్రాణాలు పణంగా పెట్టి స్వాతంత్రాన్ని సాధించారనీ అన్నారు. స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన వీరులకు ఈ సందర్భంగా నివాళులర్పించారు. ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో సహకార సంఘాన్ని మరింత అభివృద్ధి పరుస్తానని అన్నారు. సంఘం ద్వారా రైతులకు అన్ని రకాల సేవలందిస్తామని అన్నారు.

## నేతాజీ స్టేడియంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

మణుగూరు : మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ క్రీడా మైదానంలో నేతాజీ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా నేతాజీ వాకర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రావులపల్లి రామ్మూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నేతాజీ వాకర్స్ క్లబ్ అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నేతాజీ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మణుగూరు ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ వైద్యులు సునీల్ రక్తదాన శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో వాకర్స్ మరియు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని 35 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రావులపల్లి రామ్మూర్తి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఎంతోమంది రక్తం దొరకక ప్రాణాలు కోల్పోతున్నారని ఈ రక్తదాన శిబిరం ద్వారా ఎంతో మంది ప్రాణాలు నిలబెట్టొచ్చని అన్నారు. నేతాజీ వాకర్స్ క్లబ్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు.